ప్రజాశక్తి

మంగళవారం 26 నవంబర్ 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

రహదారులిలా.. వెళ్లేదెలా.. ?

◆ అడ్డురోడ్ నుంచి నర్సీపట్నం వరకు ప్రయాణికుల అవస్థలు
◆ ఎక్కడికక్కడ పెద్దపెద్ద గుంతలు
◆ పట్టించుకోని అయ్యన్న, అనిత
◆ రాజాం - తట్టబంద రోడ్డూ అంతే..

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, ఎస్.రాయవరం, కోటవురట్ల, బుచ్చయ్యపేట విలేకరులు

రాష్ట్ర ప్రభుత్వం రహదారుల బాగుపైనే దృష్టి పెట్టిందని సిఎం చంద్రబాబు చెప్పిన మాటలు జిల్లాలోని కీలకమైన కొన్ని రహదారుల విషయంలో కానరావడం లేదు. ఆయా చోట్ల రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడ్డురోడ్ నుంచి నర్సీపట్నానికి వెళ్లే ప్రధానమైన రహదారి దుర్భర స్థితికి అద్దం పడుతోంది. జిల్లాలో ఇద్దరు ప్రముఖులు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల పరిధిలోని రహదారికావడంతో దీనికి మరింత ప్రాధాన్యత వుంది. ఎవరా గొప్పవాళ్లంటే.. నర్సీపట్నం నుంచి గెలిచిన శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, పాయకరావుపేట నుంచి ఎన్నికైన హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత. కానీ వీరిద్దరి నియోజకవర్గాల పరిధిలోని ఈ రహదారి మాత్రం అత్యంత అధ్వాన్నంగా ఉంది. సుమారు 34 కిలోమీటర్ల పొడవైన అడ్డు రోడ్ నుంచి నర్సీపట్నం రోడ్ 25 గ్రామాలకుపైగా ప్రజలకు ఉపయోగకరంగా వుంది. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కేంద్రానికి, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల ప్రజలకు ఈ తారురోడ్డే దిక్కు. నర్సీపట్నం రైల్వే స్టేషన్, అచ్యుతాపురం బ్రాండిక్స్, నక్కపల్లి హెటిరో, పాయకరావుపేట మండలంలోని డెక్కన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, మిగతా 2లో..



అల్లుమియ్యంపాలెం జంక్షన్ వద్ద దెబ్బతిన్న రహదారి



రాజాం కూడలిలో రాళ్లు తేలిపోయిన రోడ్డు

నేడు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు

◆ విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల్లో భారీ కార్మిక, రైతాంగ ప్రదర్శనలు, సభలు
◆ జయప్రదానికి సిఐటియు, ఇతర సంఘాలు పిలుపు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, విశాఖ కలెక్టరేట్ : దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై మంగళవారం నిరసనలు ఎగిసిపడనున్నాయి. అఖిలపక్ష కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు, రైతులు ఈ నిరసనల్లో పాల్గొననున్నారు. విశాఖ నగరంలోని దొండపర్తి రైల్వే డిఆర్ఎం ఆఫీస్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ కార్మిక ప్రదర్శన జరుగనుంది. అనంతరం అక్కడే సభ ఉంటుంది. కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, సెయిల్‌లో విలీనం చేస్తామని తక్షణమే ప్రధాని మోడీ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు అన్యాయం చేసే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

అనకాపల్లిలో ఇలా..

రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని నెహ్రూ చౌక్ కూడలిలో రైతు, కార్మిక సంఘాల నేతృత్వంలో సభ జరగనుంది. సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ చౌక్ వరకు ర్యాలీగా వచ్చి అక్కడ సభ నిర్వహించనున్నారు. సభ అనంతరం మానవహారం చేపట్టనున్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ, ఇతర నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

విమ్స్‌లో సిబిఆర్ఎన్ సెంటర్

▶ వార్త 3లో..

వేతన బకాయి చెల్లించాలి

▶ వార్త 4లో..

30న అనంత పద్మనాభుని దీపోత్సవం

▶ వార్త 3లో..



మోడీ విశాఖ పర్యటన వాయిదా

వార్త మెయిన్‌లో..

హింస లేని సమాజం కోసం పోరాటం

ఐద్వా ఆధ్వర్యాన సదస్సులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మహిళలపై హింస లేని సమాజం కోసం పోరాటం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ పిలుపునిచ్చారు. మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ ఐద్వా జగదాంబ జోన్ ఆధ్వర్యంలో పంది మెట్ట ఏరియాలో సోమవారం సాయంత్రం కె.మణి అధ్యక్షతన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మ మాట్లాడుతూ విశాఖలో లా విద్యార్థినిని సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించడంతోపాటు బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు, మహిళలపై దాడులను అరికట్టాలని కోరారు. మహిళలపై అకృత్యాలకు అంతేలేకుండా పోతోందన్నారు. కామాంధుల చేతిలో యువతులు, మహిళలు, పసిపిల్లలు బలైపోతున్నారని ఆవేదన వెలుబుచ్చారు. రాష్ట్రంలో వరుస ఘటనలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయన్నారు. ఈ ఘటనలపై ప్రభుత్వం నిపుణుల కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ విశాఖ జిల్లా కార్యదర్శి కె.సంతోష్ మాట్లాడుతూ సమాజంలో విష సంస్కృతి విపరీతంగా పెరుగుతోందని, గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా స్కూల్ పిల్లల నుండి యూత్ వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోషల్ మీడియాపై సెన్సార్ నియంత్రణ లేకపోవడంతో పోర్నోగ్రఫీ పెరిగిపోవడం వల్ల చిన్న పిల్లల ఆలోచనలు కలుషితమవుతున్నాయన్నారు. అనంతరం ఐద్వా జగదాంబ జోన్ కార్యదర్శి ఆర్.వరలక్ష్మి, పంది మెట్ట అసోసియేషన్ నాయకులు శ్రీజ మాట్లాడారు. బి సత్యవతి, మల్లేశ్వరి, సరస్వతి, లక్ష్మి, మిగతా 2లో..



పందిమెట్ట ఏరియాలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



జ్యోతినగర్‌లో నినాదాలు చేస్తున్న ఐద్వా నాయకులు

మొదటి పేజీ తరువాయి..



దార్లపూడి వద్ద గుంతలు పడ్డ రహదారి

రహదారులిలా.. వెళ్లేదెలా.. ?

కార్మికులకు సంబంధించిన బస్సులు దీని మీదుగానే తిరుగుతున్నాయి. ఆటోలు, టూ వీలర్ల ప్రయాణికులతో నిరంతరం ఈ రహదారి రద్దీగా ఉంటుంది. పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఇదే ప్రధానాధారం. ఇంతటి ప్రధానమైన రహదారిలో ప్రయాణించడానికి భయపడేలా గుంతలున్నా అయ్యన్నపాత్రుడు, అనితకు పట్టినట్లులేదు. గెలిచిన తరువాత మొట్టమొదట అడ్డురోడ్ మరమ్మతులు చేపడతానని ఎన్నికల్లో అనిత హామీ ఇచ్చి గెలిచారుగానీ రోడ్డు మరమ్మతులు చేయించలేదు.

సంక్రాంతి నాటికి గుంతలులేని రహదారులు నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవంబరు 2న పరవాడలో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో హామీ ఇచ్చారు. కానీ అడ్డురోడ్, నర్సీపట్నం రహదారి గుంతలు పూడ్చే పరిస్థితి కన్పించడంలేదు. పెద్దగుమ్ములూరు, ధార్లపూడి, ఇందేశమ్మ గుడి, అల్లుమియ్యంపాలెం జంక్షన్‌లో గోతులు భయంకరంగా వున్నాయి. వర్షం పడితే గోతుల్లో నీరుచేరి ప్రయాణించడానికి వీల్లేని విధంగా రహదారి వుంది. రోడ్డు మధ్యలో, పక్కల్లో పెద్ద గుంతలున్నాయి. దీంతో ఆటోలు తరుచూ పాడవుతున్నాయని డ్రైవర్లు వాపోతున్నారు. రోడ్లు, భవనాలశాఖ అధికారుల వద్ద రహదారి గుంతల పూడ్చివేత విషయం ప్రస్తావించగా కొద్ది రోజుల్లో రోడ్డు పనులను కాంట్రాక్టర్ ప్రారంభిస్తారని తెలిపారు. కొత్తగా మంజూరైన రోడ్డు పనులకు గుంతలు పూడ్చడానికి నిబంధనలు వర్తించవని గోతులు పూడ్చే పని ఆ శాఖ చేయడంలేదు. చేసిన పనులకు గతంలో బిల్లులు రాకపోవడంతో ఈ రహదారి పనులు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకురాలేదు. అటు కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించక, ఇటు రహదారులు, భవనాల శాఖ పడిన గుంతలు పూడ్చక, తాత్కాలిక మరమ్మతులు చేపట్టేలా అయ్యన్న, అనిత చొరవ చూపక చివరకు ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు.

రాజాం - తట్టబంద రహదారి విషయానికొస్తే..

బుచ్చయ్యపేట మండలంలోగల రాజాం - తట్టబంద రోడ్డులో పలుచోట్ల రోడ్డు ధ్వంసమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనకాపల్లి, రాజాం, తట్టబంద, రావికమతం ప్రాంతాల వాసులు ఈ రోడ్డు గుండా నిత్యం ప్రయాణాలు చేస్తుంటారు. జిల్లా కేంద్రానికి ఉపాధి పనుల నిమిత్తం వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఈ రోడ్డు అంతా పెద్ద పెద్ద గుంతలతో ఉండటంతో వారంతా ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

హింస లేని సమాజం కోసం పోరాటం

గౌరి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : మహిళలు, చిన్నారులపై హింసలేసి సమాజం సాకారం కావాలని ఐద్వా జిల్లా నేతలు ఆకాంక్షించారు. సోమవారం జివిఎంసి 95వ వార్డు జ్యోతినగర్‌లో మహిళా హింస వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు బి.రమణి మాట్లాడుతూ మహిళా రక్షణ చట్టాలెన్ని ఉన్నా దేశంలో ఎక్కడ చూసినా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, అకృత్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నార ఐద్వా నాయకులు బి.అనంతలక్ష్మి మాట్లాడుతూ, హక్కుల రక్షణకు మహిళా సంఘాలు నిరంతరం పోరాడుతూనే ఉన్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. మహిళాచట్టాలను పకడ్బందీగా అమలు చేసి, రక్షణ కల్పించాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేయకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో చిన్నమ్ములు, మధు, భాను, గంగమ్మ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటాం

ప్రజాశక్తి - ఉక్కునగరం : ఐక్య పోరాటాలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటామని సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1383 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని దెబ్బతీసేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు కుట్రలు పన్నుతోందన్నారు. ఒకవైపు కార్మికులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తూ.. మరోవైపు స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి దెబ్బకొడుతోందని తెలిపారు. కార్మికుల సహనాన్ని పరీక్షించవద్దని తెలిపారు. ప్లాంట్‌కు మంచి రోజులు వస్తాయని కార్మికులు ఎదురు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్య చర్యలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయని మండిపడ్డారు. పోరాటాలతో ఏర్పడి, విశాఖ అభివృద్ధిలో కీలకపాత్ర వహించి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్లాంట్‌ను కాపాడుకుని తీరుతామని స్పష్టం చేశారు.

డిసిఎల్ తీరుపై నిరసన



నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, హాస్పిటల్ వర్కర్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎంజిఎం సెవెన్ హిల్స్ యాజమాన్యంతో డిప్యూటీ లేబర్ కమిషనర్ కుమ్మక్కయ్యారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి వై.రాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఈ మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న కార్మికులను తొలగించి కాంట్రాక్ట్ పద్ధతిలో కొత్తవారిని యాజమాన్యం చేర్చుకుందని, ఇది చట్ట విరుద్ధమని, సీనియర్ కార్మికులను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఇదే విషయమై తాము కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదులు చేయగా, అందుకు సంబంధించిన ఫైల్‌ను డిసిఎల్ మాయం చేశారని ఆరోపించారు. సీనియర్ కార్మికులను అక్రమంగా తొలగిస్తే ఊరుకునేది లేదన్నారు. సమ్మె జరిగితే ఎంజిఎం సెవెన్ హిల్స్ యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. యాజమాన్యం అనుకూల విధానాలను కార్మిక శాఖ విడనాడాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, కె.చంద్రశేఖర్, కె.వరలక్ష్మి, పిలోనెహ, ఎ.జయలక్ష్మి, సిహెచ్.వెంకటలక్ష్మి, ఎ.లావణ్య పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై దేశ వ్యాప్త పోరాటం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో త్వరలో పోరాటం చేపట్టనున్నామని అఖిలభారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి మమతా నాగిరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో దేశ ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని, యువత తీవ్ర నిరాశ, నిస్పృహలో ఉన్నారని తెలిపారు. దేశంలో గత పదేళ్లలో ఇవ్వాల్సిన 20 కోట్ల ఉపాధి ఎక్కడ ? అని ప్రశ్నించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు మాట్లాడుతూ విశాఖ పోర్టులో డ్రగ్స్ కంటైనర్ దొరికిందని, దానిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి గౌతమ్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిరిడి భగత్, కెవి.సూర్యనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లిపిల్లి సతీష్ కుమార్, కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గం అధ్యక్షురాలు దండి ప్రియాంక పాల్గొన్నారు. అనంతరం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.

ప్రహ్లాద కల్యాణ మండపంపై నిర్ణయం తీసుకోండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మహారాణి పేటలో ఉన్న సింహాచలం దేవస్థానానికి చెందిన ప్రహ్లాద కల్యాణ మండపాన్ని తక్షణమే సింహాచలం దేవస్థానానికి అప్పగించాలని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఇదే విషయంపై జివిఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కూ వినతిని అందజేశారు. కార్యక్రమంలో డాక్ యార్డ్ కెటిబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలు ఫీజు రాయితీపై వినతి

విశాఖ నగరంలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ విషయంపై ఉత్తర్వులు ఇవ్వాలని గంట్ల శ్రీనుబాబు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. పలు జిల్లాల్లో జర్నలిస్టులకు ఆయా కలెక్టర్లు అందించిన ఉత్తర్వుల కాఫీలను సైతం అందించారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ (టిసిఆర్ అండ్ టిఎం), గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్రంలో నిర్వహిస్తున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు తలపెట్టిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఆదివారంతో ముగిశాయి. రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు డాక్టర్ రాణి మంద పర్యవేక్షణలో జరగ్గా వివిధ జిల్లాల నుండి గిరిజన విద్యార్థులు హాజరయ్యారు. చిత్రలేఖనంకు ఆచార్య సింహాచలం, ఫైన్ ఆర్ట్స్ విభాగం, వ్యాసరచన పోటీలకు ఎన్‌పి.రాధిక, డ్యాన్స్ విభాగం, వక్తృత్వ పోటీలకు డాక్టర్ జోగారావు, డివి.మల్లికార్జున రావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు ఈ నెల 26న జరిగే జనజాతి గౌరవ్ దివస్ ముగింపు వేడుకలో బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయనున్నారు.




అవార్డు అందుకుంటున్న మురళీ మోహన్

డాక్టర్ మురళీ మోహన్‌కు ఐఎంఎ అవార్డు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరానికి చెందిన వైద్యులు డాక్టర్ ఎంవివి.మురళీమోహన్ జాతీయస్థాయి పురస్కారం, ప్రశంసలు అందుకున్నారు. గుంటూరులో ఆదివారం నిర్వహించిన ఐఎంఎ రాష్ట్ర స్థాయి సదస్సులో ఈ మేరకు డాక్టర్ మురళీమోహన్‌కు అవార్డును, ప్రశంసా పత్రాన్ని ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్‌వి.అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్, జె.నాయక్ అందజేశారు. రాజమండ్రికి చెందిన జిఎస్ఎల్ వైద్య కళాశాలలో నిర్వహించిన సెమినార్‌లో డాక్టర్ మురళీ మోహన్ 'భావితరాల వైద్యులు, ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు' అంశంపై ప్రసంగించిన తీరును ఐఎంఎ వైద్య ప్రముఖులు పలువురు ఈ సందర్భంగా ప్రశంసించారు.

దురాక్రమణలతో దుర్గంధం!



కాలువల ఆక్రమణతో పేరుకుపోయిన మురుగునీరు

- కంపుకొడుతున్న మురుగు కాలువలు
- ఆక్రమణలు పట్టని జివిఎంసి అధికారులు
- అవస్థలు పడుతున్న ఆరిలోవ ప్రజలు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డులో ప్రధాన కాలువలు మురుగుతో నిండిపోయి కంపుకొడుతున్నాయి. దీంతో ఎక్కడ అనారోగ్యం పాలవుతామోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వార్డు పరిధిలోని నెహ్రూనగర్ నుంచి నుంచి ప్రధాన రహదారి వైపు వచ్చే కాలువల్లో మురుగు పేరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. నివాసాల నుంచి వచ్చిన నీరు, సాఫీగా వెళ్లే వీలులేక, కాలువల్లో ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోవడంతో మురిగిపోయి, ముక్కుపుటాలను అదరగొడుతున్నాయి. ఎప్పటికప్పుడు కాలువల్లో ఉన్న చెత్తను తొలగించక పోవడంతో మురుగునీరు వెళ్లే పరిస్థితి లేదు. మురుగు నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండిపోవడంతో దోమలు, ఈగలకు ఆవాసంగా మారి, స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

ఆక్రమణలే ప్రధాన కారణం...

ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు కాలువల ఆక్రమణలే ప్రస్తుత దుస్థితికి కారణమని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాన రహదారిలో ఇరువైపులా వ్యాపారులు తమ దుకాణాల ముందున్న కాలువలను ఆక్రమించుకొని, కాలువలపై పలకలు వేసి, మినీ స్టాల్స్‌ను ఏర్పాటు చేయడంతో, ఆయా కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే పరిస్థితి లేకుండా చేస్తున్నారు. దీంతో కాలువలు పూర్తిగా కప్పుడవ్వడంతో మురుగునీరు పోయే దారిలేక ఎక్కడికక్కడ నిలిచి పోయి దుర్గంధం వెదజల్లుతోంది. ప్రధాన రహదారిలో కాలువల ఆక్రమణలు తొలగిస్తేనే ఈ సమస్య పరిష్కారమౌతుందని స్థానికులు అంటున్నారు. దీనిపై జివిఎంసి, టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించాలని, కాలువల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



డ్రైనేజీలను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు

నేరాలు ఘోరాలు

గ్యాస్ లీకై ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని కేపీ అగ్రహారం గ్రామంలో సోమవారం ఉదయం సుంకర అప్పలనాయుడు ఇంట్లో గ్యాస్ లీకై మంటల చెలరేగిన ఘటనలో ముగ్గురు గాయపడ్డారు. సిలిండర్ రెగ్యులేటర్ వద్ద మంటలు చెలరేగడంతో వాటిని ఆర్పే ప్రయత్నంలో సుంకర అప్పలనాయుడు, ఆయన భార్య చిన్నమ్మలు, చిన్న కుమారుడు మహాలక్ష్మి నాయుడుకు గాయాలయ్యాయి. ముగ్గురి శరీరంపై కాలినబొబ్బలు వచ్చాయి. క్షతగాత్రులను బుచ్చయ్యపేట పిహెచ్‌సిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని చిన్నప్పన్నపాలెం జంక్షన్ వద్ద ఈనెల 20వ తేదీన బ్రాండిక్స్ బస్సు ఢీకొని తీవ్రంగాగాయపడిన చిన్నప్పన్నపాలెం గ్రామానికి చెందిన సకల సత్తిబాబు (65) విశాఖ కేజీహెచ్‌లో ఆదివారం మరణించారు. చిన్నప్పన్నపాలెం జంక్షన్ వద్ద బస్సు ఢీకొనడంతో సత్తిబాబు తీవ్రంగా గాయపడగా, కుటుంబీకులు వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్సల కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించి వైద్యం అందించారు. అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతుబజారులో వన సమారాధన



వనసమారాధనలో పాల్గొన్న రైతులు, వ్యాపారులు

ప్రజాశక్తి- కరాస: కార్తీక మాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకొని మర్రిపాలెం రైతుబజార్‌లో రైతులు, వ్యాపారులు ఉమ్మడిగా కార్తీక వనభోజనాలు నిర్వహించారు.కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి యాసిన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రైతుబజారు ఎస్టేట్ అధికారి కె.వరహాలు, సహాయకుడు ప్రతాప్, వార్డు ప్రెసిడెంట్ వాసుదేవరావు, కేబుల్ నాయుడు బుజ్జి,. సూర్య నారాయణ, సూర్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

విమ్స్‌లో సిబిఆర్ఎన్ సెంటర్

- దేశంలో పది కేంద్రాల్లో విశాఖలో ఒకటి
- కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్‌లో డిజాస్టర్ ప్రిపేరెన్స్ అండ్ రెస్పాన్స్ కింద సెకండరీ లెవెల్ కెమికల్ బైలాజికల్ రేడియోలాజికల్ న్యూక్లియర్ (సిబిఆర్ఎన్) మెడికల్ మేనేజ్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి కృష్ణబాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుకు విమ్స్ ఆసుపత్రిలో 1.8 ఎకరాల స్థలాన్ని కేటాయించామని, అందులో మూడంతస్తుల భవనం నిర్మిస్తారన్నారు. ప్రస్తుతం పరిశ్రమల్లో ప్రమాద బాధితులను మెరుగైన వైద్యచికిత్సలకు వేర్వేరు కార్పొరేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారని, ఈ సెంటర్ ఏర్పాటుతో బాధితులందరికీ ఇక్కడే, ఒకేచోట మెరుగైన వైద్యం అందుతుందన్నారు. అగ్ని ప్రమాద బాధితులకు ఈ సెంటర్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సెంటర్‌లో కెమికల్, న్యూక్లియర్ పరిశ్రమల్లోని ప్రమాదాల బాధితులకు వైద్యం అందించేందుకు ప్రత్యేక వైద్యనిపుణులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 10 సెంటర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాగా, రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు విశాఖపట్నంలో ఒక సెంటర్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీనికి సంబంధించిన పనులను త్వరలోనే నేషనల్ హెల్త్ మిషన్ ప్రారంభించనుందని తెలిపారు..

విఎంఆర్‌డిఎ చైర్మన్‌కు అభినందన



ప్రణవ్ గోపాల్‌ను అభినందిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఆరిలోవ : విఎంఆర్‌డిఎ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎంవి ప్రణవ్ గోపాల్‌ను 10వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. వార్డు ఇన్‌చార్జ్ మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మద్దిల రాజేష్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవగోపాల్‌ను ఆయన కార్యాలయంలోఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు మర్యాదరపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఇళ్ల స్థలాల హామీ నెరవేర్చాలి

ప్రజాశక్తి -మధురవాడ : పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇంటిస్థలాలను ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం చేస్తామని ఎన్నికలకు ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి ఏడో వార్డు కళానగర్ నుండి 61వ సచివాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, సచివాలయ నిర్వాహక కార్యదర్శి కె నాయుడుకు వ్యక్తిగత దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ, అర్హులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వడంతోపాటు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణసాయం రూ.ఐదు లక్షలు ఇచ్చి పేదల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. కాలనీల్లో రోడ్లు, విద్యుత్,-తాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, ఎంఎస్ పాత్రుడు, డి కైలాష్, ఆర్ గురునాయుడు, సాయి, ఎన్ అఖిలేశ్వరి, జి పైడమ్మ, పి వెంకటి, జి ఎల్లయ్యమ్మ పాల్గొన్నారు.

30న అనంత పద్మనాభుని దీపోత్సవం

- ముమ్మరంగా ఏర్పాట్లు
- పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-పద్మనాభం: ఈనెల 30న మండలకేంద్రమైన పద్మనాభం గ్రామంలోని అనంత పద్మనాభస్వామి కొండపై కోటి దీపోత్సవానికి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. కొండ మెట్ల మార్గంలో ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించారు. మెట్లకు రంగులు వేశారు. మెట్లమార్గంలో విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. పద్మనాభంలోని వీధులన్నీ పరిశుభ్రంగా చేయిస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పోలీసులు చేస్తుండగా, బస్సులు వచ్చిపోయేందుకు వీలుగా చర్యలు చేపడుతున్నారు. దీపోత్సవం రోజున లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు పటిష్టభద్రతా చర్యలకు సన్నాహాలు చేసున్నారు. ఈ మేరకు దీపోత్సవం ఏర్పాట్లను సోమవారం అధికారులు పరిశీలించారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

ఉత్తమ లేగ దూడలకు బహుమతులు



మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని రేవిడి వెంకటాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఎంపిటిసి ఎ.గంగరాజు ప్రారంభించిన ప్రదర్శనలో 78 లేగదూడలు పాల్గొనగా, ఉత్తమ ఆరోగ్యవంతమైన లేగదూడలను ఎంపిక చేసి, సంబంధిత పాడిరైతులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.. ఈ సందర్భంగా పశువులకు ఏలికపాముల నివారణకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. బాహ్యపరమాన్న జీవులు, కొణుసు నివారణ మందులు, మల్టీవిటమిన్స్‌ను ఉచితంగా అందజేశారు. వెటర్నరీ ఎడి డికాక్టర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో లేగదూడలను పెంపకం ఎంతో ఆవశ్యమన్నారు. భీమిలి పశుసంవర్ధక విభాగం ఎడి డాక్టర్ వెంకటరమణ, పాండురంగ, వెటర్నరీ డాక్టర్ అరుణ్ అరుష పాల్గొన్నారు.

మహిళలు బాగుంటేనే సమాజ శ్రేయస్సు

ప్రజాశక్తి -పద్మనాభం : మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుందని డిఆర్‌డిఎ పిడి లక్ష్మీపతి అన్నారు. సోమవారం స్థానిక మండల కాంప్లెక్స్‌లోని వెలుగు కార్యాలయంలో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, కుటుంబ వ్యవస్థలో లింగవివక్ష లేకుండా మహిళలకు సమానత్వం కల్పించినప్పుడే సమాజం సర్వదిశలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాలలో మహిళలను ఆర్థికంగా, మానసికంగా గృహహింసకు గురిచేస్తున్నారన్నారు. అనాదిగా మహిళలపై వివక్షత కొనసాగుతోందని, దాన్ని నిర్మూలించి, సమాజంలో అవగాహన, మహిళల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. లింగవివక్షకు వ్యతిరేకంగా కౌన్సెలింగ్ నిర్వహించి, మహిళలకు మనోధైర్యంకల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రరావు, ఎంపిడిఓ విజయ్ కుమార్, ఎసిఎ సత్యనారాయుడు, ఎపిఒసాయి రమేష్, డిఆర్‌డిఎ సిబ్బంది, ప్రభాకర్, రేణుక పాల్గొన్నారు

విద్యాబోధనపై ఆరా

ప్రజాశక్తి-హుకుంపేట: మండలంలోని కొట్నాపల్లి పంచాయతీ మత్స్యాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ సోమేలి చెల్లయ్య సోమవారం తనిఖీ చేశారు. విద్యా బోధన, సామర్థ్యాలపై అడిగి తెలుసుకున్నారు. భోజన నిర్వహణపై తగు సూచనలు ఇచ్చారు. చక్కని విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు సత్యారావు, తౌడం నాయుడులను అభినందించారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కోచ్, డైరెక్టర్

ప్రజాశక్తి-ఆనందపురం: రాష్ట్రస్థాయి జూడో పోటీలలో శొంఠ్యాం ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు అకాడమీ నిర్వాహకులు రొంగల వెంకటేశ్వరరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఈ నెల 23, 24తేదీలలో చిత్తూరు జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో అండర్-19 విభాగంలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీలో శిక్షణ పొందిన ప్రణయ్‌కుమార్ రజత పతకాన్ని, కె.పవన్‌కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించిన విద్యార్థులకు అకాడమీ జూడో చీఫ్ కోచ్ లెంక అప్పలరాము, వెంకట్ విద్యాపీఠ్ డైరెక్టర్ రొంగలి వెంకటేశ్వరరావు అభినందించారు

అథ్లెటిక్స్‌లో బుల్లయ్య కాలేజీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-సీతమ్మధార: ఆంధ్ర యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పురుషులు, మహిళల ఛాంపియన్‌షిప్ పోటీల్లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు పతకాలతో మెరిశారు. బిటెక్ ఇఇఇ థర్డ్ ఇయర్ విద్యార్థిని స్రవంతి హ్యామర్, డిస్కస్ త్రోలో బంగారు పతకాలను సాధించగా, ప్రసన్న కుమారి, ఢిల్లేశ్వరి, మోహనాంజలి, స్రవంతి 4X100 మీటర్స్ రిలే రేస్‌లోకాంస్య పతకాలను సాధించారు.

అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినులను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ అభినందించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.దీపక్ చౌదరి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ యు.గంగాభవాని ఉన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అనందపురం/ పద్మనాభం : ఆనందపురం మండలంలోని బోని గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 26న మంగళవారం ఉదయం 10గంటలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించనున్నట్లు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బొడ్డేపల్లి విజయప్రసాద్, పద్మనాభం వ్యవసాయాధికారి ఎబి.చలం వేర్వేరుగా తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీల స్వీకరణ



ఐదో జోన్ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న జెడ్‌సి రాము

ప్రజాశక్తి -విశాఖపట్నం : జివిఎంసి ఐదో జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఐదు అర్జీలు వచ్చినట్లు జెడ్‌సి బి.రాము తెలిపారు. టౌన్ ప్లానింగ్‌కు 3, రెవిన్యూకు రెండు , తాగునీటి సరఫరాకు సంబంధించి ఒక అర్జీ వచ్చిందని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు జోనల్ కమిషనర్ బి. రాము తెలిపారు. పిజిఆర్ఎస్‌లో ఇఇ ప్రసన్నరెడ్డి, ఎఎంఒహెచ్ డాక్టర్. సునీల్ కుమార్, ఆర్ఒ బాబూరావు, రాజ్యలక్ష్మి, ఎపిడి పుణ్యవతి పాల్గొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో జెడ్‌సి పిల్లి ప్రేమప్రసన్న వాణి పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు అర్జీలు రాగా, తదుపరి చర్యలకు ఆయా విభాగం అధికారికి పంపించినట్లు జెడ్‌సి తెలిపారు.

వేతన బకాయి చెల్లించాలి

- సిఐటియు ఆధ్వర్యాన స్కూల్, కాలేజీ శానిటేషన్ వర్కర్ల ధర్నా
- అధికారులకు వినతిపత్రాలు అందజేత



అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనకాపల్లి : పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్‌కు బకాయి పడ్డ నాలుగు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దీనికి ముందు అనకాపల్లి సిఐటియు కార్యాలయం దగ్గర నుంచి నెహ్రూ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే శివలక్ష్మి, పి జానకి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ శానిటేషన్ వర్కర్స్ పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అతి తక్కువగా ఇస్తున్న రూ.6 వేలు జీతం కూడా నాలుగైదు నెలలు బకాయి పెడితే తాము ఎలా జీవిస్తామని ప్రశ్నించారు. 300 పిల్లలకు ఒక శానిటేషన్ వర్కర్ పని చేయటం ఎలా సాధ్యమని, 50 మంది విద్యార్థులకు ఒక శానిటేషన్ వర్కర్‌ను నియమించాలని కోరారు. శానిటేషన్ వర్కర్స్‌పై రాజకీయ, వేధింపులు తొలగింపులు ఆపాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని, యూనిఫామ్ ఐడి కార్డులు ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, ఉమా, లక్ష్మి, నూకాలమ్మ, అరుణ, పెద్ద సంఖ్యలో వర్కర్లు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : స్కూల్ శానిటేషన్ వర్కర్లకు ఐదు నెలల వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలంటూ సోమవారం విశాఖ కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి మాట్లాడుతూ నెలంతా కష్టపడ్డ వారికి సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం తగదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందిస్తూ శానిటేషన్ వర్కర్లకు వేతనాలను వారం రోజుల లోపల చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ నాయకులు లక్ష్మి, సుజాత, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు ధనలక్ష్మి, భవాని, సావిత్రి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విఒఎలకు 5 నెలల వేతన బకాయిలు, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు 2 నెలల వేతన బకాయిలు ఇవ్వకపోవడంపైనా కలెక్టర్‌కు మణి తదితరులు వినతిపత్రాలు అందజేశారు.

భీమునిపట్నం : ఈ ఏడాది జూలై నుంచి బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎపి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ సోమవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు జి మంగశ్రీ, మాట్లాడుతూ ఇచ్చే అరకొర వేతనాలను సకాలంలో, సక్రమంగా చెల్లించకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా బతుకుతాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సిఐటి యు నాయకులు డి అప్పలరాజు, శానిటేషన్ వర్కర్స్ పొడుగు బంగా రమ్మ,, కుమారి, కాకర లక్ష్మి, జె సన్యాసమ్మ, కె



భీమిలిలో ధర్నా చేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్లు

ఐదో రోజుకు విశాఖ డెయిరీ కార్మికుల దీక్షలు



ఆందోళనలో మాట్లాడుతున్న రమణ

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ డెయిరీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విశాఖ కోఆపరేటివ్ డెయిరీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్ రమణ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో డెయిరీ వద్ద చేపడుతున్న రిలేదీక్షలు సోమవారం ఐదోరోజుకు చేరిన సందర్భంగా దీక్షల్లో పాల్గొన్న రమణ మాట్లాడుతూ,. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం, ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో విశాఖ డెయిరీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కార్మికులను కట్టుబానిసలుగా చూస్తూ, ప్రశ్నించే వారిని వేధించడం, కక్షసాధింపు చర్యలకు పాల్పడడం వంటివి చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం బాధ్యత తీసుకుని కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డెయిరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

మొబైల్ మెడికల్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : అదానీ గంగవరం పోర్టు సౌజన్యంతో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ ల్యాబ్ వాహనాన్ని గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సోమవారం పాత గాజువాక కూడలిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ, ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రజలకు ఆరోగ్యంపై శ్రద్ధ చూపే అవకాశం లేకుండా పోతుందన్నారు. కొన్ని అనారోగ్య సమస్యలను తొలి దశలోనే గుర్తిస్తే, అవసరమైన మందుల వినియోగం ద్వారా వాటిని నయం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ నేపథ్యంలో ప్రజల సమగ్ర ఆరోగ్యసంరక్షణే ధ్యేయంగా అదానీ గంగవరం పోర్టు సామాజిక బాధ్యతగా మొబైల్ ల్యాబ్ సమకూర్చిందని, ప్రజలంతా ముఖ్యంగా గృహిణులు వినియోగించుకోవాలని సూచించారు. మొబైల్‌ల్యాబ్ నిర్వహణ బాధ్యతను గంగవరం పోర్టు చూసుకుంటుందని, అవసరమైన వైద్యపరీక్షలతోపాటు మందులను ఉచితంగా అందజేస్తారన్నారు. వాహనంలో నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మొబైల్ మెడికల్ ల్యాబ్ ఏర్పాటు చేసి అదానీ గంగవరం పోర్టు యాజమాన్యాన్ని పల్లా అభినందించారు.కార్యక్రమంలో గంగవరం పోర్టు ప్రతినిధులు కెఎస్ఎన్.బాపూజీ, కార్పొరేటర్ బొండా జగన్, టిడిపి నాయకులు నాగేశ్వరరావు, డేవిడ్, విజయ్ పాల్గొన్నారు.



మొబైల్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా

డంపింగ్ యార్డ్ తరలించాలని వినతి



జెడ్‌సికి వినతిపత్రం ఇస్తున్న వార్వా నివాస్ నాయకులు

ప్రజాశక్తి - గాజువాక : జివిఎంసి 76వ వార్డు పరిధిలోని డంపింగ్ యార్డ్‌ను తరలించాలని, వార్వా నివాస నాయకులు బి.గుర్రప్ప, డాక్టర్ ఎం.రమేష్‌కుమార్, ఎస్‌వికె.పరుశురాం కోరారు. సోమవారం జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రికి వినతిపత్రం అందజేశారు. శ్మశానవాటికలు అభివృద్ధి చేయాలని, వివిధ వార్డుల్లో సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని, బెల్ట్‌షాపులు తొలగించాలని, గాజువాకలో కాలుష్య సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కె.కిరీటం, బిఎ.త్రినాధస్వామి, బంగారు నాయుడు, కెవి రమణ, ఎం వెంకట్రాయలు ఉన్నారు.

సమగ్ర కుల గణన సర్వే జరపాలి

ప్రజాశక్తి అనందపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయస్థాయిలో నిర్వహించే జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాలని ఎపి బిసి సంక్షేమ సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్ని శ్రీనివాసరావు మాట్లాడుతూ:బ్రిటిష్ ఇండియా 1931 వరకు జరిపించిన జనగణనలో సమగ్ర కుల గణన తప్ప, ఇప్పటివరకు స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వాలు సమగ్ర కుల గణన జరిపించలేదన్నారు. దీంతో జనాభా దామాషా ప్రకారం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషన్లు, ఆర్థికప్రయోజనాలు అందడం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనువాసరావు, జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కామన వెంకటసుబ్బరావు. గొర్లి శ్రీనివాసనాయుడు, నరేష్, ప్రసాద్ పాల్గొన్నారు

నేటి కార్మిక, కర్షక ప్రదర్శనను జయప్రదం చేయండి


అనకాపల్లిలో కార్మికులతో మాట్లాడుతున్న శంకరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై అఖిల భారత కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రం అనకాపల్లిలో మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్న ప్రదర్శన జయప్రదం చేయాలని సిఐటియు, ఏపీ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మెజార్టీ లేకపోయినా తన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని, ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జరుగు కార్యక్రమంలో కార్మికులు రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు పాల్గొన్నారు.


కె.కోటపాడులో...

పలు ప్రాంతాల్లో ప్రచారం

అనకాపల్లి : మంగళవారం జిల్లా కేంద్రాల్లో జరుగు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆన మండలంలోని శంకరం హమాలీ కార్మికులతో ప్రదర్శన ప్రాధాన్యతను వివరించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు అమలు చేయలేదని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మహాలక్ష్మి నాయుడు, నూకరాజు పాల్గొన్నారు.


కె.కోటపాడు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మంగళవారం తహశీల్దారు కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు గండి నాయన బాబు కోరారు. మండల కేంద్రంలో సోమవారం స్థానిక ప్రజలతో ఆయన మాట్లాడారు. కౌలుదారులకు భూ యజమాని తో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎర్ర దేవుడు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మాడుగుల : రైతాంగం, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కే.భవాని డిమాండ్ చేశారు. మండలంలోని శంకరం పంచాయితీ బొడ్డరేవు గ్రామంలో సోమవారం నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మికుల సమస్యలు పట్టించు కోలేదని, అదే దారిలో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో కొర్రా దేవదాసు, కొర్రా విజయశాంతి, కోర్రా నాగార్జున, ముచ్చల పాలమ్మ ముచ్చల కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాడుగులలో...

విశాఖ కలెక్టరేట్ : పూర్ణా మార్కెట్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ముఠా కార్మికుల బహిరంగ సభ జరిగింది. ముఠా కార్మిక సంఘం (ఎఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మన్మధరావు, జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో సంపద సృష్టికర్తలైన కార్మిక, కర్షకులపై మోడీ ప్రభుత్వం వివక్షత చూపుతూ విపరీతమైన భారాలను మోపుతోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మేస్త్రిలు సాంబయ్య, సూరిబాబు, పైడిరాజు, శ్రీనివాసరావు, వెంకట్రావు పాల్గొన్నారు.


పూర్ణా మార్కెట్ వద్ద మాట్లాడుతున్న సుబ్బారావు


గండి బాబ్జిని సత్కరిస్తున్న కన్నూరు వెంకటరమణ తదితరులు

అత్యధిక సభ్యత్వం నమోదు చేయాలి

ప్రజాశక్తి-పరవాడ : పెందుర్తి నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వం అత్యధికంగా నమోదు చేయాలని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జి పిలుపునిచ్చారు. మండల కేంద్రం పరవాడ మరిడిమాంబ కళ్యాణ మండపంలో మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్నా అధ్యక్షతన సోమవారం పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ కార్యకర్తలు సంక్షేమం కోసమే పార్టీ అధినేత చంద్రబాబు సభ్యత్వ నమోదు పెట్టారని తెలిపారు. మండలంలో కార్యకర్తలకు ఏ పని కావాలన్నా తను, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకట రమణ, ఒమ్మి వెంకటరావు, సురాడ బంగార్రాజు, బొండా సన్ని దేముడు, ఇందల కొండలరావు , కోమటి వెంకటరమణ, బొండా తాతారావు, మంత్రి రవి, రాయవరపు దేముడు, గోర్లి శ్రీనివాస్, సారిపల్లి జోగి నాయుడు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇవిఎం గోదాముల తనిఖీ

ప్రజాశక్తి-అనకాపల్లి : నెలవారీ తనిఖీల్లో భాగంగా ఎస్‌పి కార్యాలయం ఆవరణలో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టరు విజయ కృష్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం తనిఖీ చేసి అక్కడ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, ఆర్‌డిఒ షేక్ ఆయిషా, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, అనకాపల్లి, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్ఎస్‌వి.నాయుడు, ఆప్ ప్రతినిధి కె.హరినాధబాబు, టిడిపి ప్రతినిధి బి.శ్రీనివాసరావు, సిపిఎం ప్రతినిధి ఆర్. శంకర్రావు, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు, ఐఎన్‌సి ప్రతినిధి ఎం.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వం

ప్రజాశక్తి-అనకాపల్లి : ల్యాండ్ పూలింగ్‌కు తమ భూములు ఇచ్చేది లేదని అనకాపల్లి మండలం వేటజంగాలపాలెం, పాపయ్యపాలెం గ్రామాలకు చెందిన రైతులు స్పష్టం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ వేటజంగాల పాలెం, పాపయ్యపాలెం గ్రామాల్లో సుమారు 100 మంది రైతులు భూములను ల్యాండ్ పూలింగ్ కింద బలవంతంగా భూములు తీసుకోవాలని ప్రభుత్వం చూస్తోందని, అదే జరిగితే రెవెన్యూ అధికారులపై హైకోర్టు ధిక్కారం కేసు పెడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే ల్యాండ్ పూలింగ్ కింద తీసుకున్న భూమిల యజమానులకు పుడా అభివృద్ధి చేసిన ప్లాట్స్ ఇస్తామని చెప్పగా, నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని తెలిపారు. ల్యాండ్‌పూలింగ్ చేపట్టే భూములల్లో వరి, జీడి, మామిడి, సపోటా, సరుగుడు, చోళ్ళ, కాయగూరలు పంటలేసుకొని జీవనం సాగించేవారని, వారి జీవనాధారం పూర్తిగా దెబ్బ తీశారని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ వలన వారు బ్రతుకులు ఛిద్రమయ్యాయన్నారు. హైకోర్టు రైతుల భూములను బలవంతంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించవద్దని, ఎవరైనా స్వచ్ఛందంగా ఇస్తేనే తీసుకోవాలని చెప్పినప్పటికీ హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ ఉడా, రెవెన్యూ సిబ్బందితో తమ భూముల వద్దకు వచ్చి రైతులను భూములను బలవంతంగా తీసుకుంటామని చెప్పడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో తేలయ్యబాబు, గోవిందు, జి.సుభాషిణి, సిగిరెడ్డి వెంకటేశ్వరరావు, బండి దుర్గారావు, గోన రాజు, పిల్లా సత్యవతి, బాధిత రైతులు పాల్గొన్నారు.



ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ఆక్రమణ రోడ్డును స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని ఐప్పగరు గ్రామం నుండి వాలాబు మెయిన్ రోడ్డుకు ఏర్పాటు చేసిన లింక్ రోడ్డును ఐదు నెలల క్రితం ఆక్రమణకు గురైందని, దానిని స్వాధీనం చేసుకోవాలని వాలాబు పంచాయతీ ఐప్పగరు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం మండల కార్యదర్శి బిటి.దొర ఆధ్వర్యాన గ్రామ పెద్దలు సోమవారం ఎంపిడిఒ ఎంవి.సువర్ణరాజుకు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మికి, జడ్పిటిసి, కర్రి సత్యంకి పబ్లిక్ గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన ఈ రోడ్డును అధికార పార్టీ అండ చూసుకుని అదే గ్రామానికి చెందిన బొరబోయిన దేవుడు వాళ్ళ కుమారుడు పెంటయ్య ఆక్రమించారని తెలిపారు. తమ గ్రామ రహదారిని రూ.10 లక్షలు మంజూరైన నేపథ్యంలో ఆక్రమణకు గురైన రోడ్డును స్వాధీనం చేసుకుని, సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇరట గోపాలుడు, సోమల సింహాచలం, బలిజ నాగేశ్వరరావు, పంది మహాలక్ష్మి నాయుడు, కాదల రాము, మజ్జి సత్యారావు, పంది శ్రీరాములు పాల్గొన్నారు.

కెవికెను సందర్శించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

మండలంలోని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రాన్ని టిడిపి మండల నాయకులు సోమవారం సందర్శించారు. విత్తనాలు సేకరణ, కూరగాయలు పెంచే విధానం, ప్రకృతి పద్ధతిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి చేసుకునే విధానం గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, ఎంపీపీ దాకారపు నాగేశ్వరాదేవి పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరునికి సాయికృష్ణ పూజలు

ప్రజాశక్తి-మునగపాక

మండలంలోని గవర్ల అనకాపల్లిలో గల కాశీ విశ్వేశ్వరుని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, ఎంపిటిసి నాయుడు, దాడి శ్రీనివాసరావు, పి.బాగేశ్వరరావు, దాడి జగన్నాధరావు, మొల్లేటి చంద్ర, ఆడారి కాశిరావు, ఎల్లపు నాగేశ్వరరావు, ఆలయ చైర్మన్ ఎస్వీ రాజు, పెంటకోట శ్రీరామ్మూర్తి, వేగ దేవత నాయుడు, విల్లూరి సాయిరాం, మల్ల శేషు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న యుటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి, అధ్యక్షులు శ్రీలక్ష్మి

యుటిఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీలక్ష్మి, చిన్నబ్బాయి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వత్సవాయి శ్రీలక్ష్మి, గొంది చిన్నబ్బాయ్ మళ్ళీ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా పంపన బోయిన వెంకట్రావు, సహాధ్యక్షులుగా రొంగలి అక్కునాయుడు, మహిళా సహ అధ్యక్షులుగా పి.గాయత్రి, కోశాధికారిగా జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులుగా దొగ్గ శ్రీనివాస్, కలింగ సతీష్, పాలిమేర చంద్రరావు, గుత్తుల సూర్యప్రకాష్, మాకిరెడ్డి రాజునాయుడు, వి.రమేష్‌రావు, నడికట్ల శేషుకుమార్ ఎన్నికయ్యారు. జిల్లా ఆడిట్ కమిటీ చైర్మన్‌గా హైమావతి, ఆడిట్ కమిటీ సభ్యులుగా వేచలపు నాగేశ్వరరావు, షేక్ సలీం, శాంత కుమారి, అనిమిరెడ్డి సాంబమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఈ.ఎల్లయ్య బాబు, ఎం.వెంకటప్పారావు, గేదెల శాంతిదేవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి అన్నారావు నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యా రంగ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పిఆర్‌సి కమిటీ నూతన కమిషనర్‌ని నియమించాలని, పెండింగ్లో ఉన్న డీఏలను, ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుంచి యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్యానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల మేజర్ గ్రామపంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచు తట్టా పెంటయ్య నాయుడు తెలిపారు. పంచాయతీలోని ప్రమీల నగర్, గవరపేట వీధి, రామాలయం దగ్గర నుండి శివాలయం, వెలగా వారి దొడ్డి, కొత్తపేట వీధి, తుమ్మపాల వీధిలో తాగునీటి కుళాయిల పనులను సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి కుళాయిలు జేజేఎం నిధులు అయిపోయినందున కొన్ని ఇళ్లకు తాగునీటి కులాయిలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీంతో పంచాయితీ నుంచి రూ.10 లక్షలతో కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు వెలగా నూక రత్నం మోది నాయుడు, మాది బోయిన నాగరాజు, పొలమరశెట్టి కృష్ణ, ఆడారి ప్రసాదు పాల్గొన్నారు.


కిడారి శ్రావణ్‌కుమార్‌తో పైడిరాజు

కిడారిని కలిసిన పైడిరాజు

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఆంధ్రప్రదేశ్ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌ను, విజయనగరం ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ సివేరి దొన్నుదొరను టిడిపి మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు ముసలి పైడిరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గిరిజనుల సమస్యలు గురించి వారికి తెలియజేసినట్లు చెప్పారు. గిరిజన గ్రామాల్లో భూ సమస్యలు, యువతకు ఉపాధి తదితర అంశాలను వారికి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసలి తమ్మయ్య, జెటి.రాము ఎస్‌ఎంసి ఛైర్మన్ వంతు నాయుడు, ఎం.శ్రీను పాల్గొన్నారు.

మినుము విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : కొండంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలో గల ఎల్బీ పురం, బంగారు మెట్ట గ్రామ రైతులకు ఉచితంగా మినుము విత్తనాలను శాస్త్రవేత్త రాజకుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో పొలాలు వేసి తక్కువ పెట్టుబడితో లాభాలు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటీసీ పి.జగ్గారావు, బత్తుల శ్రీను, పినపాత్రుని తాతయ్య బాబు, దొండ వెంకటరమణ, పినపాత్రుని సాంబశివరావు, సాయం శేషు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కశింకోట : రూ.10 లక్షలతో మండలంలోని కన్నూరుపాలెం నుంచి జీ.భీమవరం వరకు ఆర్‌ఎంబి రోడ్డు మరమ్మతు పనులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి కొంద్రపు రామానాయుడు, కన్నూరు ఎర్రినాయుడు, కర్రి సత్యనారాయణ, సిద్దిరెడ్డి సూర్యనారాయణ, కలిగట్ల సింహాద్రి, నైనం శెట్టి రామారావు, ఉల్లింగల రమేష్, రెడ్డి సూర్య నారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు

ప్రజాశక్తి-సబ్బవరం : వాణిజ్య, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రధాన జంక్షన్, ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు అమర్చడం వల్ల నేరాలను అరికట్టవచ్చునని స్థానిక సిఐ పిన్నింటి రమణ అన్నారు. మండల కేంద్రంలో పలు వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులకు సీసీ కెమెరాలపై సోమవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటు వలన ప్రజల ఆస్తులకు భద్రత కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై సింహాచలం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భరణికాన కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-సబ్బవరం : అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు, టిడిపి వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి భరణికాన సాయినాథరావు చిన్న కుమారుడు గురువారం మృతి చెందగా, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోమవారం భరణికాన సాయినాథరావు ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, కూటమి నాయకులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, ఇందల వెంకట రమణ, బలిరెడ్డి అప్పారావు, కర్రి కనకరాజు, కర్రి నరసింగరావు, గండి ముత్యాల నాయుడు, పడాల వెంకటరమణ, వియ్యపు అప్పలరాజు, బంటికోళ్ల పద్మ, గణేష్ పాల్గొన్నారు.


భరణికాన సాయినాథరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పిజిఆర్‌ఎస్ అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో కలెక్టర్‌తో పాటు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, హౌసింగ్ ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీల గుర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో 43 ఫిర్యాదులు

అనకాపల్లి : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 43 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. జిల్లా అదనపు ఎస్పీలు నేరుగా నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, ఎల్ మోహన్‌రావు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, డిఆర్‌ఒ

అధిక పరీక్ష ఫీజు వసూలును అరికట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రైవేటు విద్యా సంస్థలు పదో తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేస్తున్నాయని, దానిని అరికట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) సోమవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.రమణ మాట్లాడుతూ ప్రభుత్వం పరీక్ష ఫీజు పదవ తరగతికి రూ.125 నిర్ణయించగా, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు రూ.500 నుంచి రూ.1000కు పైడి వసూలు చేస్తున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పరీక్ష ఫీజుకు రసీదు పెట్టి అదనంగా చెల్లించిన వారికి తిరిగి వాళ్ళ సొమ్మును అందజేయాలని కోరారు. ఫీజుల దోపిడికి పాల్పడిన కళాశాల, పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు జి.తరుణ్, కే అర్జున్ పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

ఎన్‌ఎఒబి రోడ్డులో గుంతలు పూడ్చాలని వినతి

ప్రజాశక్తి- రాంబిల్లి : రాంబిల్లి మండలంలోని ఎన్‌ఏఓబి మెయిన్ గేట్ నుండి వెంకటాపురం జంక్షన్ వరకు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలు పూడ్చాలని, కొత్త రోడ్డు వేసి ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలని జిల్లా కలెక్టరేట్‌లో పబ్లిక్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు, ప్రజా సంఘాల నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవుడునాయుడు మాట్లాడుతూ ఎన్‌ఏవోబి ప్రాజెక్టుకి భారీ వాహనాలు రాకపోకలు కారణంగా 13 కిలోమీటర్ల పరిధిలో గల నేవీ ప్రధాన రహదారి పెద్ద గుంతలు ఏర్పడి, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీని వల్ల కొంత మంది ప్రాణాలో కోల్పోతుండగా, అనేక మంది అంగవైకల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాహనాల వల్ల దుమ్ము, ధూళితో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకమార్లు విన్నవించినా పట్టించుకోలేదని, కనీసం మరమ్మతు పనులు కూడా చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గోతులను పూడ్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధోని కాశీయా, పాపారావు, గణేష్, సత్తిబాబు, ధర్మ, దేవి, అప్పారావు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద సిపిఎం, ప్రజా సంఘాల నేతలు

ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

- అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని, ఇబ్బందులు పెడితే సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజును రీయింబర్స్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని, త్వరలోనే ఫీజులు చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఫీజులు చెల్లించలేదన్న నెపంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను కళాశాలలకు అనుమతించక పోవటం, హాల్ టికెట్లు జారీ చేయకపోవటం, పరీక్షలు రాయనీయకపోవటం లాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి పరీక్షలు రాయడానికి విద్యాసంస్థలు అవకాశం కల్పించాలన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం వృధా కాకుండా విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలని ఆదేశించారు. ఈ అంశాలన్నీ ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కార్పొరేట్ లాంటి అన్ని కళాశాలలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే ఈ మధ్య కాలంలో పదవ తరగతి ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నట్లు తమ నోటీసుకు వచ్చిందని, విచారణలో నిజమని తేలితే సంబంధిత పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు రోజులలో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యా సంస్థ గుర్తింపు రద్దు చేసే విధంగా చర్యలు ఉంటాయని కలెక్టరు హెచ్చరించారు.


రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

బెడ్ షీట్లు, పండ్లు, రొట్టెల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు కశింకోట, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బెడ్ షీట్లు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తిరుపతిరావు, యు.రమేష్, టిడిపి కూటమి నాయకులు ఉగ్గిని రమణమూర్తి, పెంటకోట రాము, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, కలగా సోమేశ్వరరావు, అచ్చర్ల, తాళ్లపాలెం గ్రామాల టిడిపి అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బుదిరెడ్డి గంగయ్య, కాంద్రేగులు సతీష్, తాకాశి కృష్ణ పాల్గొన్నారు.

వాయుగుండంతో వరి రైతుల్లో ఆందోళన


వరి చేను కుప్పలు పెడుతున్న రైతులు

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో వరి రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మంగళవారం నుండి మూడు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తమ వరి పంటను రక్షించుకొనే పనిలో బిజీబిజీగా ఉన్నారు. ఈ ఏడాది వరి పంట బాగా పండింది అయితే చాలా గ్రామాల్లో రెల్ల రాల్లు పురుగు వల్ల వరి కంకులు నేల రాలిపోతుండడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లితోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న పంటను రక్షించుకోవడానికి రైతులు కోతలు కోస్తుండగా వాయుగుండం రైతుల్లో తీవ్ర అలజడి రేపుతోంది. కోతలు కోసిన వరి పంట పొలాల్లో ఎక్కడ తడిసిపోతుందోనని రైతులు ఆందోళనతో మడుల్లోనే కుప్పలు వేస్తున్నారు. ఒకేసారి రైతులంతా పొలాల్లో కుప్పలు వేస్తుండడంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. దీనికి తోడు కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతుండడంతో కూలీలకు కొరత ఏర్పడింది. ప్రస్తుతం మగ కూలికి రూ.700 ఆడకూలికి రూ.600, వరి కోతలకు మహిళకు రూ.400 చొప్పున రైతులు కూలీగా చెల్లిస్తున్నారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి : ఎమ్మెల్యే

ఈ నెల 26, 27 తేదీల్లో వర్షాలు పడే సూచనలు ఉండటంతో మాడుగుల నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల రైతులు వరికోతలను వాయిదా వేసుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలు జారీ నేపథ్యంలో రైతులందరూ ఇప్పటికే కోసి వేసిన వరి పనలను త్వరగా కుప్పలు పెట్టుకోవాలని, కోయలేని వరి పంటను రైతులు వాయిదా వేసుకోవాలని కోరారు.

రెల్ల రాల్లు పురుగుతో వరికి తీవ్ర నష్టం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : రెల్ల రాల్లు పురుగుతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట చేతుకు వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ ఏడాది పంట దిగుబడి బాగుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసే సమయంలో రెల్ల రాల్లు పురుగు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. వారం పది రోజుల్లో కోతలు కోసుకోవడానికి రైతుల సిద్ధంగా ఉండగా, ఈ సమయంలో ఈ పురుతు వరి కంకుల నుండి రెక్కలు రాలిపోయి పొలాల్లో పడిపోతున్నాయి. వరి కంకులపైనా, వరి దుబ్బుల మీద పురుగులు కనిపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు.


వరి కంకులు నేలరాలిపోయిన పంటను చూస్తున్న రైతు

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమా కుమారి

ప్రజాశక్తి -నక్కపల్లి:విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించినా, అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమా కుమారి సిబ్బందికి హెచ్చరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 1.4.2023 నుండి 31.3.24 వరకు మండలంలో పంచాయతీ గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించి 5-11-2024 నుండి 22-11-2024 వరకు నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికల పై చర్చించేందుకుగాను సోమవారం స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో తనిఖీలు చేపట్టిన బృంద సభ్యులు ఆయా గ్రామాల వారీగా నివేదికలను చదివి వినిపించారు. చందనాడలో ఒకరి జాబు కార్డు పై మరొకరు వెళ్లి పని చేయడంతో 80 వేల రూపాయలు మేట్‌కు రికవరీ చేస్తామన్నారు. కొన్నిచోట్ల అదనంగా పేమెంటు చేసారని, వేలిముద్రలు,సంతకాలు లేకుండా పేమెంట్ లు చేశారని, నెల్లిపూడి లో గృహ నిర్మాణ లబ్ధిదారుని పేరిట కాకుండా మరొకరికి పేమెంటు చెల్లించారని తెలియజేశారు. పనిచేసే ప్రదేశాలకు సంబంధించి ఫోటోలు అప్లోడ్ చేయకపోవడం, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో ఇందుకు సంబంధించిన ఈసీ, టిఏలను పిడి హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కాగిత ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు ఖాళీగా ఉన్న వీఆర్ పి పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. దీనిపై పిడి స్పందిస్తూ తక్షణమే పోస్టులు భర్తీకి చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సీతారామరాజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్‌పి టి. సి కాసులమ్మ, విజిలెన్స్ ఆఫీసర్ నిర్మలా దేవి, ఏపీ డి ఎరకయ్య, ఎస్ ఆర్ పి.నాగరాజు, ఏపీవోలు భాగ్యలత, ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతునన పిడీ



అవగాహన కల్పిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సభ్యులు

ప్రకృతి విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని (ఎన్.డి.ఆర్.ఎఫ్) 10వ బెటాలియన్ టీం కమాండర్ వై.సత్యనారాయణ సూచించారు. పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో సోమవారం విద్యార్థులకు కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ, నిర్వహణ, వడగండ్ల వాన, బలమైన గాలులు వీచునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. 10వ ఎన్ డి ఆర్ ఎఫ్ బెటాలియన్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు కోస్తా తీర మండలాలలోని గ్రామాలు, పాఠశాలలు, పరిశ్రమలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట తహసీల్దార్ జి.సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ఎల్.రాజేంద్ర ప్రసాద్, రెవిన్యూ ఇనస్పెక్టర్ టి.త్రినాథ్, వి.ఆర్ ఓ లు రాజేష్, సునీత, 2వ మండల విద్యాశాఖాధికారి రమేష్ పాల్గొన్నారు.



బుజ్జిని సత్కరిస్తున్న నాయకులు

దాతలకు సత్కారం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక శివాలయంలో కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా 4 సోమవారాలు అన్న సమారాధన కార్యక్రమానికి పెద్ద మొత్తంలో ఆర్థికంగాను, వస్తురూపాల్లో సహకరించిన దాతలు, సేవకులను సోమవారం ఘనంగా సత్కరించారు. ఉపమాక వెంకన్న ఆలయ మాజీ ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆలయానికి రంగులు వేయించారు. పలువురు దాతలు నగదు, బియ్యం, ఇతర వస్తువులను అందజేసారు. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకులు కొండబాబు చేతుల మీదుగా ఆలయ అర్చకులు, దాతలు, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో మురళి పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేటలో కామ్రేడ్ మేకా సూరిబాబు వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన నాయకులు, ఉప సర్పంచ్ సహదేముడు తెలిపారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు.

గ్రావెల్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఇల్ల స్థలాలకు కొను క్కున్న లే అవుట్లలో అక్రమంగా కొందరు గ్రావెల్ తవ్వకాలు చేపట్టి లే ఔట్లను పాడు చేస్తున్నారని, ఈ అక్రమార్కుల కు అడ్డుకట్ట వేయాలని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారికి సోమవారం స్థానికులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాకవరపాలెం మండలం పైడిపాల జిరాయితి సర్వే 112-1 భూమిలో రోలుగుంట మండలం కుసర్లపూడి జిరాయితీ 687 సర్వేనెంబర్ లోను లేఅవుట్లు వేసి అభివృద్ధి పరిచిన భూమిలో ఉన్న గ్రావెల్ ను అర్ధరాత్రి సమయంలో కొందరు అక్రమార్కులు తవ్వకాలు చేపడుతున్నారన్నారు.దీంతో లేఔట్ గోతుల మయంగా మారుతుందని, ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టడంతో గృహాలు నిర్మించేందుకు పని చేయకుండా పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు డి. కామేష్, కన్నయ్య శెట్టి, వెలగ నారాయణరావు, ఎస్వీ నాయుడు పాల్గొన్నారు.



ఫిర్యాదు పత్రాన్ని చూపుతున్న స్థానికులు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

1న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వచ్చేనెల 1న బహుజన సమాజ్ పార్టీ(బిఎస్‌పి)ఆధ్వర్యంలో విశాఖ కూర్మన్నపాలెం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలనీ ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బొట్టా నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు నర్సీపట్నంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంతోమంది ప్రాణ త్యాగాల కారణంగా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. ప్రైవేటీకరణ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్ లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొల్లు గంగాధర్, కార్యదర్శి వాడపల్లి రాజబాబు, అధ్యక్షులు ఎన్.చిరంజీవి, నాయకులు నవీన్, అప్పారావు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ:సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు అన్నారు. సోమవారం కృష్ణదేవిపేట ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా అవగాహన కలిగించే పోస్టర్లను అతికించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ, సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. త్వరగా డబ్బులు వస్తాయని చెప్పే నకిలీ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోరాదన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కామ్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ



మాట్లాడుతున్న వీరజ్యోతి

పిహెచ్‌సిలో తనిఖీలు

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కె.వీరజ్యోతి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో సమావేశమయ్యారు. హైరిస్కు గర్భిణీలకు స్కానింగ్ చేయాలన్నారు. నిర్దేశించిన అన్ని రకాల పరీక్షలు లక్ష్యాలకు చేసుకోవాలన్నారు. పిహెచ్‌సిలో 100 శాతం డెలివరీలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, ఎంపిహెచ్ఈఓ యాళ్ల కృష్ణ, పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



నక్కపల్లిలో క్యూలో ఉన్న భక్తులు

శివాలయాలు కిటకిట

ప్రజాశక్తి-రావికమతం:కార్తీక మాసం పురస్కరించుకొని చివరి వారం నాలుగవ సోమవారం సందర్భంగా రావికమతం శివాలయంలో ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచి తరలి వచ్చారు.అనంతరం శివాలయం ఆవరణలో మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నక్కపల్లి:మండలంలోని ఉపమాక శివాలయంలో భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు మహేష్, సంతోష్ పూజలు నిర్వహించి ,తీర్థ ప్రసాదాలను అందజేశారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ స్వామివారిని దర్శించుకున్నారు.ఉపమాక వెంకన్న ఆలయ మాజీ ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పాట్లు చేశారు.

కోటవురట్ల:మండలంలో కోటవురట్ల, రాజుపేట, జల్లూరు, పందూరు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామునే స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు,

సబ్బవరం : మండలంలోని పెదనాయుడుపాలెం గ్రామం శివారు గణపతిపురంలో గణపతి భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీఐ పిన్నింటి రమణ, తహశీల్దారు చిన్నకృష్ణ, ఎంపీడీవో పి..పద్మజ పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని కె.కోటపాడు, చంద్రయ్యపేట, గొండుపాలెం, చౌడువాడ, మేడివర్ల, ఎ.కోడూరు, ఆనందపురం, లంకవానిపాలెం శివాలయాల్లో పూజలు అభిషేకాలు నిర్వహించారు.

అనకాపల్లి : సుంకరమెట్ట శ్రీసత్యనారాయణ స్వామి దేవస్థానంలో జరిగిన వ్రతాల్లో భక్తులు పాల్గొన్నారు. యల్లపు సత్యనారాయణ సుమిత్ర దంపతుల సహకారంతో ప్రసాదం వితరణ చేపట్టగా, దేవస్థానం ఛైర్మన్ బొడ్డేడ మురళి దానిని ప్రారంభించారు. సాక్షిక చినరాజుపేట శ్రీవాడేశ్వర సాంబ శివ దేవాలయంలో వైసిపి నాయకులు మలసాల కుమార్‌రాజా పూజలు చేశారు. గవరపాలెం అగ్గిమర్రి చెట్టు మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయంలో మీనాక్షి సుందరేశ్వరస్వామి వారి కళ్యాణం మహోత్సవం నిర్వహించారు.

ఆరిలోవ : కార్తీక చివరి సోమవారాన్ని పురస్కరించుకొని 13వ వార్డు ఆరిలోవ కాలనీ, శివాజీనగర్ -2లోని అన్నపూర్ణ సమేత పంచాయితన ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో అన్నసమారాధనను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ప్రారంభించారు. టిడిపి వార్డు అధ్యక్షులు పొత్రకంద ధర్మారావు, ఆలయం కమిటీ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు, సభ్యులు అప్పారావు, మధు, గణేష్, అశోక్, శివాజీ, ముత్యమాంబ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆనందపురం :మండలంలోని దుక్కువానిపాలెం , పాలవలస పంచాయతీ మెట్టమీద పాలెం శివాలయంలో, ఎల్‌వి పాలెం పంచాయతీ నేత్రేరు అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నసమారాధనలు జరిగాయి. కోలాట ప్రదర్శన నిర్వహించారు. మాజీ సర్పంచ్ బంక సూర్యనారాయణ, పాండ్రంగి అప్పారావు, ఎంపిటిసి రౌతు శ్యామల, నాగోతి పెంటారావు నాగోతి నరసింహ, అచ్చియ్యమ్మ ,తమ్మిన అప్పలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో విద్యార్థులకు సోమ వారం వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చోడిశెట్టి నత్యనారాయణ మాట్లాడుతూ, మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ ఆవశ్యకతను తెలియజేసేలా వ్యాస రచన పోటీలు నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు ఎ.వి.ఎల్.ఎన్. కుమారి, ఎన్.వి.ఎస్ ఆచార్యులు పోటీలను పర్యవేక్షించారు. విజేతలకు మంగళవారం బహుమతులు అందజేస్తామన్నారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మహిళలపై అఘాయిత్యాలను అరికడదాం



విజయరామరాజుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్లు

ప్రజాశక్తి-అనకాపల్లి: సమాజంలో ప్రతి ఒక్కరూ లింగ వివక్షను విడనాడాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శచీదేవి అన్నారు. అనకాపల్లి డిఆర్డిఏ కార్యాలయంలో సోమవారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం-నూతన చైతన్యంతో ముందడుగు జిల్లా స్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి కె.శచీదేవి అధ్యక్షత వహించి మాట్లాడారు. సమావేశంలో డిఆర్డిఏ ఏపీడి డైసి, పట్టణ సీఐ విజయ కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి, కేజీబీవీ చీడికాడ ప్రిన్సిపాల్, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి గైనకాలజిష్ట్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. సమావేశంలో జిల్లా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, డిపిఎం ఏసి ఏపీఎంలు పాల్గొన్నారు.

విజయరామరాజుపేటలో ర్యాలీ

వడ్డాది : మహిళలు, బాలికల హింస నిర్మూల దినోత్సవం సందర్భంగా అతిధి దేవోభవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఆరిపాక కామేశ్వరరావు ఆధ్వర్యాన బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు పోటీలు నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి మహిళ పట్ల జరుగుతున్న అఘత్యాలపై లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేస్తున్నా, వారిపై దాడులు ఆగడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వి.యమున, టి అప్పారావు, అంగన్వాడీ కార్యకర్త దేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.


హాజరైన శచీదేవి



రావికమతంలో ర్యాలీ చేపడుతున్న పోలీసులు, మహిళలు

రావికమతం: మండల కేంద్రంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఎంపీడీవో భానోజీరావు, తహసిల్దారు బి.వెంకటరమణ, ఎస్సై రఘు వర్మలు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాలలో మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింస, బాల్య వివాహాలు, అత్తింటి వేధింపులు వంటి సమస్యలపై వారంలో ప్రతి గురువారం గ్రీవెన్స్ డే గా జెండర్ రిసోర్స్ సెంటర్ పని చేస్తుందన్నారు. పలు రకాల సమస్యల పై ఫిర్యాదు చేసుకోవచ్చునన్నారు వచ్చిన ఫిర్యాదులను కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాక్షి, కళావతి, రాజేశ్వరి, కృష్ణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న రాజేష్

డిఫెన్స్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: పట్టణంలో గురు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిఫెన్స్ అకాడమీని స్పీకర్ చింతకాయల అయ్యన్న కుమారుడు, మునిసిపల్ కౌన్సిలర్ రాజేష్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందాలనుకునే విద్యార్థులు విశాఖపట్నం లేదా కాకినాడ వంటి పట్టణాలకు వెళ్ళవలసి వచ్చేదని, నర్సీపట్నంలోనే ఈ అకాడమీ స్థాపించడం అభినందనీయమన్నారు. నర్సీపట్నం పరిసర ప్రాంత విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశం అని, దీన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గురు ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


సోలార్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

సోలార్‌తో విద్యుత్ ఆదా

ప్రజాశక్తి -మాడుగుల: సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ చార్జీలు ఆదా చేసుకోవాలని ఎంపీడీవో కొంకి అప్పారావు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎలక్ట్రికల్ ఏఈ మాట్లాడుతూ, విద్యుత్ ఉపయోగించుకొనే గృహ వినియోగదారులు సోలార్ విద్యుత్ వాడితే విద్యుత్ ఆదా చేయడంతో పాటు, చార్జీల భారం తగ్గుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సూర్యగర్ పథకం ద్వారా సబ్సిడీపై అందజేయనుందని ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు పెట్టుకోవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల వారికి వీటిని ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారామ్, యుపిఆర్‌డి కే.కరుణాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నరేష్

పశు గణనపై నిర్లక్ష్యం వహించొద్దు

ప్రజాశక్తి -కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పశుగణన పట్ల నిర్లక్ష్యం వహించరాదని పశుసంవర్ధక శాఖ నరేష్ తెలిపారు. సోమవారం ఆయన పశు వైద్యశాలలో మాకవరపాలెం మండలాల పశు వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాడి రైతులకు అందించే పశు కిసాన్ కార్డులు, బ్యాంకర్లు అందించే రుణాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కేవలం ఆడపెయ్యలు మాత్రమే జన్మించే విధంగా అందించే పథకాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. పాడిపశువు చూడి కట్టకపోతే తిరిగి రైతుకు డబ్బులు చెల్లించే విధంగా ప్రవేశపెట్టిన పథకంపై రైతులకు తెలపాలన్నారు.నాలుగు నెలల నుంచి 8 నెలల్లో ఉన్న పెయ్యలకు బ్రూసిల్లోస్ టీకాలు వేయాలని సూచించారు.దీంతో, వివిధ వ్యాధులు మనుషులకు సంక్రమించకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్తు నాశనం

ప్రజాశక్తి -నక్కపల్లి: యువత మాధకద్రవ్యాల మత్తులో పడి తమ బంగారు భవిష్యత్‌ని నాశనం చేసుకోవద్దని సిఐ కుమారస్వామి సూచించారు. నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సోమవారం సాయంత్రం మాదకద్రవ్యాలతో కలుగు అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో యువత మాదక ద్రవ్యాలను రవాణా చేయడం, వాటిని అమ్మడం వంటివి చేపట్టి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత ఇటువంటి చర్యలలో పాల్గొన్నట్లయితే జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని తెలిపారు.చదువుపై దృష్టి సారించి ఉన్నత గమ్యాలను చేరుకోవడానికి నిత్యం శ్రమించాలన్నారు.


మాట్లాడుతున్న సిఐ కుమారస్వామి


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ పీహెచ్ సీ పరిధిలోని నరసింగపల్లి గ్రామంలో సోమవారం 104 సిబ్బంది వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్యామ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా క్యాన్సర్ క్లీనింగ్ పరీక్షలు చేశారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ బిజెవి.ప్రసాద్, హెచ్ఎం జయకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి చిట్టి, ఏఎన్ఎం రామలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- పెదబయలు : పాడేరులో డిసెంబర్ 4, 5న తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలం కార్యదర్శి బొండా సన్నిబాబు కోరారు.మండల కేంద్రంలో పార్టీ ఆఫీసులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కార్యాచరణను రూపొందించాలన్నారు.జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- మాడుగుల : ఈనెల 29వ తేదీ వరకు మాడుగుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, సెంటెన్స్ పాఠశాలలో ఆధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తామని ఎంపీడీవో కొంకి అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కూలు విద్యార్థుల పుట్టిన తేదీ, ధృవపత్రాలు ఆధారంగా ఆధార్ అప్డేషన్ చేయబడతాయన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి -అనంతగిరి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతగిరి మండల కేంద్రంలోని వారపు సంతలో ప్లాస్టిక్ వస్తువులు, కవర్ల నిషేదం పై అవగాహన కల్పించామని ఎంపిడిఓ ఏవివి.కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపారస్తులు, ప్రజలు ప్లాస్టిక్‌తో తయారు చేసిన వస్తువులు వాడరాదన్నారు.జ్యూట్ తో తయారు చేసిన సంచులు వాడాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడినా ,అమ్మిన వారిపై రూ 2000 రూపాయలు జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి కార్యదర్శి సిఎస్. దేవా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భవనం కూల్చివేత

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్ : మున్సిపాలిటీ వెలమ వీధి పోలీస్ స్టేషన్ పక్క రోడ్‌లో రెండంతస్తుల భవనాన్ని మున్సిపల్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య సోమవారం ఉదయం కూల్చివేశారు. చిటికెల కన్నా అనే వ్యక్తికి సంబంధించిన భవనం అనుమతులు లేకుండా నిర్మించారని మున్సిపల్ అధికారులు తెలిపారు. గతంలో కూల్చివేసేందుకు అధికారులు ప్రయత్నం చేసినప్పటికీ బాధితుడు కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నాడు. కోర్టు స్టే ముగియడంతో సోమవారం మున్సిపాలిటీ అధికారులు కూల్చివేత చేపట్టారు. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నప్పటికీ కూల్చి వేస్తున్నారని, ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షేనని స్పీకర్ ఆదేశాలతోనే ఇలాంటి కూల్చివేతలు చేపట్టారని స్థానిక వైసీపీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సురేంద్ర, తహశీల్దార్ రామారావు, టౌన్ సీఐ గోవిందరావు పాల్గొన్నారు.

వరి కోతలను వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి- మాడుగుల: ఈ నెల 26, 27 తేదీల్లో ... తుఫాను ప్రభావంతో అధిక వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు సూచనల మేరకు రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు సూచించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. మాడుగుల మండలంలోని ఖరీఫ్‌లో 11 వేల ఎకరాలలో వరి పంట సాగు చేపట్టగా ప్రస్తుతం 10శాతం వరి పంట కోతలు కోయడం జరిగిందన్నారు.ఈ తరుణంలో తుఫాను బారిన పడకుండా రైతన్నలు సూచనలు పాటించాలని కోరారు.కోత కోయని రైతులు తుఫాన్ ప్రభావం తగ్గే వరకు 4 నుండి 5 రోజులు కోతలు కోయడం వాయిదా వేసుకోవాలన్నారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా నీరును బయటకు వెళ్లే మార్గం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కోత కోసిన వరి పనలను వెంటనే పొలంలో చిన్న చిన్న కుప్పలుగా లేదా కల్లాలో కుప్పలుగా పెట్టుకోవాలన్నారు. కుప్పలపై పరదా కప్పి బరువు పెట్టాలన్నారు.వరి పనలు తడిస్తే గింజ మొలక రాకుండా రంగు మారకుండా ఉండడానికి 50 గ్రాముల కళ్ళ ఉప్పు / ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని కోరారు.

రోలుగుంట: తుపాన్ ప్రభావంతో ఈ నెల 27, 28 తేదీల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మీ కోరారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, ఇప్పటికే వరి కోతలు కోసిన రైతులు తమ మడుల్లోనే చిన్నచిన్న కుప్పలుగా పెట్టుకోవాలన్నారు. వర్షపు నీరు పొలంలో నిల్వ ఉండకుండా మడుల నుంచి నీరు బయటకు పోయే కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.